# మా ఊరి 'గిరి'గాడు

విజైవాడలో సప్త'గిరి'గాడు లక్షల్లక్షల డబ్బుతో అదృశ్యం అయ్యాడని పేపర్లో చూసినప్పుడు మేం చర్చలు జరిపాం. అందులో సుందరమూర్తి కూడా వున్నాడు. అక్కడ మా మిత్రులు ఎవరెవరు ఎంతెంత కట్టింది కూడా మాకు వివరాలందించింది తనే. 'కామన్ సెన్స్' వుంటే ఇలాంటివి జరగవు గాక జరగవు అనుకున్నవారిలో మేమందరవూ వున్నాం. నెల రోజుల్లోపు సగంధరకే ఓ వస్తువును ఎలా అందించగలరనే కొద్దిపాటి ఆలోచన వస్తే లక్షలాది రూపాయిలు అలా ఎందుకిస్తారనుకున్నాం.

ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే ఇక్కడా ఇంకో 'గిరి'గాడు వెలిసాడు.వాడు కూడా ముందుగా వస్తువును సగం ధరకే పది రోజుల్లో ఇస్తానన్నాడు. కొంతమంది ప్రయోగాత్మకంగా సబ్బులకీ, స్టీలు గిన్నెలకీ కట్టారు. పది రోజుల తర్వాత ఇచ్చిన సబ్బుతో రుద్దుకుంటూ 'నాసన బానే వస్తోందే' అంటూ మురిసిపోయారు. నేను మొత్తుకుంటూనే వున్నా- ఇదంతా మోసమని. 'సప్తగిరి' గాడి గురించి కూడా చెప్పా. వినలా, పైగా నా మీద జాలిపడ్డారు.

ఇప్పుడు ఈ 'గిరి'గాడూ వెళ్ళిపోయేడని చెప్పడానికి కాదిదంతా. ఆ సంగతి ఎవరికి మాత్రం తెలీదూ... నెల రోజుల్లోగా పట్నంలోనూ, చుట్టుపక్కలవారినీ



కోరికలు తీర్చడానికి వాడేమన్నా కోట్లుపోసుకు కూర్చున్నాడా? ఇంతకూ 'సుందరమూర్తి' సైతం తన వంతు డబ్బు చెల్లించుకున్న వైనం గురించే ఇదంతా!

మేమందరం వాడి అజ్ఞానానికి నవ్వుకోలా. దురాశకి నవ్వుకున్నాం. వాడికి బోల్డంత కోపం వచ్చింది. దురాశను వాడు వెంటనే అంగీకరించలా. మాలో కొంత మంది పేర్లు చెప్పి అన్నాడు. 'మీరందరూ ఒక్క రూపాయితో లక్షాధికార్లు కావాలనుకోవడంలా' అని నిలదీశాడు. 'ఇదంతా దురాశ కాదా?' అన్నాడు. 'నేను మీ అంత దురాశాపరుడ్ని కాదు. నాకు కావలసిన వస్తువులో సగం ధర చెల్లించా' అని సిద్ధాంతం చెప్పాడు. అంచేత మేం ఆయన అజ్ఞానాన్నో, దురాశనో శంకించక అడిగాం. 'ఇదిలా జరుగుతుందని తెలుసుకదా... మరెందుకు 'ముడుపులు' చెల్లించుకున్నావని.

'ముడుపులు' అనే మాటకు తిరిగి వాడు కోపగించుకున్నాడు. మేం ఉపసంహరించుకున్నాం."వాడు వెళ్ళిపోగలడని నాకు తెలుసు. అయితే నా అంచనా వేరుగా వుంది.ఈ వ్యాపారం గురించి జనమందరికీ తెలియడానికి కనీసం రెండు నెలలు పడుతుంది. మరి ప్రజలకి నమ్మకం కలగడానికి ముందు కొంత మందికి ఇవ్వాలి. ఆ అంచనాతో కట్టాను. వాడు నెలలోగా బిచానా ఎత్తేసాడు" అన్నాడు.

ఇప్పుడు మాకు జ్ఞానోదయం అయింది...

'సుందరమూర్తి'లాంటి 'ఇంటలెక్చువల్సు' ఎంత వేగంగా 'గిరి'గాళ్ళకు ఉపయోగపడుతున్నారోనని...

అంటే ఈ 'గిరి'గాళ్ళ వార్తలు అంతం కాదు ఆరంభాలే!

నాకిప్పుడు అనిపిస్తోంది...

"కొద్దిగా డబ్బు పెట్టి ఓ నెల్రోజులపాటు ఎక్కడో చోట 'గిరి' అవతారం ఎత్తితే పోలా. సుందరమూర్తి లాంటివారి పుణ్యాన అని ఓ జీవితకాలం హాయిగా బతికేయొచ్చు- ఎక్కడికైనా పారిపోయినా!"

— సంధ్యాలక్ష్మణ్




## సంపూర్ణ పౌష్టికాహారం

పెరుగుతున్న ఆ బిడ్డనుఎల్లకాలం ఆటపాటలతో శక్తివంతంగా వుండనివ్వండి.
ఆ శక్తి యొక్క రహస్యం?... ఆల్బొసాంగ్.
అన్ని వయస్సులవారికి సరిపడేలా నిజంగా శక్తిని సమకూర్చే
"ఆల్బొసాంగ్"
ఒక పోషకవంతమైన, ఆకలిని కలిగించేటానిక్.
ఖనిజ పదార్థములు మరియు ఔషదాలతోకూడిన అదనపు ఆహారం




ఇప్పుడు 200 గ్రాములు & 400 గ్రాముల ప్యాక్‌లు డబ్బాలలో లభ్యమవుతున్నాయి

జె & జె.డిషేన్
లాబోరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్
4-1-324, రెసిడెన్సీ రోడ్,
హైదరాబాద్ - 500 001 ఇండియా